


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**

Accredited by NAAC With 'A++' Grade

ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooksvizag2019@gmail.com

ఫోన్ : 0891-2844000

DECEMBER 17 - 23, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. M.James Stephen

సంపుటి : 2 | సంచిక : 96 | పేజీలు : 4


## సమిష్టి కృషితోనే

# చిన్నారుల భద్రత

### నగర సీపీ రవిశంకర్

### ఆకట్టుకున్న ఏయూ న్యాయ విద్యార్థుల మూట్ కోర్టు ప్రదర్శన




**ఏయూ న్యూస్, డిసెంబర్:** సమిష్టి కృషితోనే చిన్నారుల భద్రత సాధ్యమవుతుందని నగర పోలీసు కమీషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ అన్నారు. ఏయూ న్యాయ కళాశాల, విశాఖ పోలీసు శాఖ సంయుక్తంగా నిర్వహించిన పోక్సో చట్టంపై మూట్ కోర్టు ప్రజెంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి శంకర్ మాట్లాడుతూ సమాజంలో చిన్నారులను, మహిళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ దిశగా చైతన్యం కలిగించే కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగాల న్నారు. న్యాయ విద్యార్థులు సామాజిక బాధ్యత తో నడచుకోవాలన్నారు. నేటి యువత కార్పొరేట్ కొలువులకు ఆసక్తి చూపుతున్నారని, పేదలకు, ఆపన్నులకు సేవ చేయడంలో కలిగే సంతృప్తి ఎంతో విలువైనదన్నారు. ఈ దిశగా యువత ఆలోచనలు చేయాలన్నారు. చిన్నారు లపై జరిగే లైంగిక వేధింపులు సంఘటనల్లో అవసరమైన ఆధారాలు సేకరించి, న్యాయ స్థానాలలో రుజువుచేయడం, నిందితులకు శిక్షలు పడే విధంగా చేయడం ఎంతో అవసర మన్నారు. పోలీసులు బాధ్యతలు పెరిగిపో తున్నాయని, అయినప్పటికీ వేగవంతంగా దర్యాప్తులు చేయడం, ఆధారాలను సేకరించడం జరుగు

తరువాయి 2 లో

## ఏయూను సందర్శించిన ఐఐఆర్ఎస్ విద్యార్థుల బృందం




**ఏయూ న్యూస్, డిసెంబర్:** డెహ్రాడూన్లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్(ఐఐఆర్ఎస్)కు చెందిన 13 మంది విద్యార్థుల బృందం శుక్రవారం ఏయూ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఐఐఆర్ఎ స్లోని సెంటర్ ఫర్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ ఇన్ అసియా పసిఫిర్ (సీఎస్ఎస్టీఈపి పీ)లో రీసెర్చ్ విద్యార్థులైన వీరంతా తొలుతా ఏయూలోని పీటిక్స్ విభాగాన్ని సందర్శించి అక్కడ ఆచార్యులతో పలు అంశాలపై చర్చించారు. ఏయూ టెక్ సెంటర్తో కేంద్ర ప్రభుత్వం, ఐక్య రాజ్య సమితి మధ్య అవగాహన ఒప్పందంలో భాగంగా వీరు ఏయూను సందర్శించారు. అంతరిక్ష శాస్త్రంలో సాంకేతికత. అప్లికేషన్ ప్రోగ్రామ్స్ లో ప్రాంతీయ అంతర్జాతీయ సహకారాన్ని మెరుగువు రుచుకోవడంపై చర్చించారు. అనంతరం ఏయూ ఇన్చార్జ్ విసి ఆచార్య కె.సమరతో అరుగురు విదేశీ విద్యార్థులతో కూడిన ఈ 18 మంది విద్యార్థులు బృందం మర్యాద పూర్వకంగా సమా వేశమైంది. సందర్భంగా వాటరి ఆచార్య సమత అభినందనలు తెలిపారు. మూడు రోజుల పాటు వీరి వల కొనసాగ నున్నట్లు ఏయూ సిటిక్స్ విభాగాధిక ఎస్.శ్రీనివాసరావు తెలిపారు.

## ఏయూలో ఘనంగా..

## డాక్టర్ టీఎం రాధాకృష్ణ స్మారక ఉపన్యాసం




**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ఆచార్య టి.ఎం.రాధాకృష్ణ, శ్రీమతి టి.ఎం భారతి స్మారకోపన్యాసాన్ని రీసెంట్ ట్రెండ్స్ అండ్ డెవలప్మెంట్స్ ఇన్ బయోకెమిస్ట్రీ అంశంపై ఇటీవల ఏయూ టి.ఎల్.ఎన్ సభామందిరంలో నిర్వహించారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (బెంగళూరు) పూర్వ సంచాలకులు, నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్సెస్ చైర్ ప్రొఫెసర్ పద్మభూషన్ అవార్డు గ్రహీత ఆచార్య పి.బలరామ్ ముఖ్య అతిధిగా హాజరై' ది ఎవల్యూషన్ ఆఫ్ బయోకెమిస్ట్రీ తరువాయి 2 లో

## ఏయూ యోగా కేంద్రంలో

# ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా కేంద్రం, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో బీచ్రోడ్డులోని యోగా కేంద్రంలో ప్రత్యేక ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ప్రారంభించారు. 160 మందికి పైగా నగర ప్రజలు వారి సమస్యలకు చికిత్స పొందారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు, యోగా కేంద్రం సంచాలకుడు ఆచార్య భానుకుమార్ తదితరులు పాల్గొన్నారు. యోగా కేంద్రం బోధన సిబ్బంది డాక్టర్ తులసీరావు, డాక్టర్ చిట్టూరి శ్రావణి శిబిరాన్ని పర్యవేక్షించారు.




## ఏయూ ఉమెన్స్ స్టడీస్ సెంటర్

# డైరెక్టర్‌గా డాక్టర్ పల్లవి



**ఏయూ న్యూస్, డిసెంబర్:** డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్ గా ఆచార్య ఎ. పల్లవి నియమిస్తూ ఏయూ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్ ఉత్తర్వులు అందజేశారు. అనంతరం డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ముఖ్ సెంటర్ ఫర్ తరువాయి 3 లో



# గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం గ్రంథాలయానికి ఏయూ రాజనీతి, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం ఆచార్యులు పేటేటి ప్రేమానందం 25 పుస్తకాలను బహూకరించారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి చేసిన ప్రజా సంకల్పయాత్రను పుస్తక రూపంలో తీసకువచ్చిన డాక్టర్ ప్రేమానందం ఈ పుస్తకాలను ఇటీవల ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య కె.సమతకు ఆమె కార్యాలయంలో అందజేశారు. చారిత్రాత్మకంగా నిలచిన ప్రజా సంకల్పయాత్రలో ప్రతీ విషయాన్ని ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగిందని ఆయన వివరించారు. వీటిని ఏయూ గ్రంథాలయలో విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ఆచార్య సమతను కోరారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ఈ పుస్తకాలను బహూకరించడం జరిగిందన్నారు.

# రాజారావుకు ఎన్విరాన్మెంటలిస్ట్ అవార్డు




**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం జియాలజీ విభాగంలో సహాయ ఆచార్యుడు(కాంట్రాక్ట్) డాక్టర్ జి.రాజారావుకు నేషనల్ ఎన్విరాన్మెంటలిస్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అకాడమీ 2023 సంవత్సరానికిగాను రాజారావును ఈ అవార్డుకు ఎంపికచేసింది. ఇటీవల ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఏయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమత తన కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ ఆచార్య వి.కృష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, విభాగ ఆచార్యులు పాల్గొన్నారు.

# తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో రెండో ప్రపంచ తెలుగు మహాసభల పోస్టర్‌ను ఇటీవల విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు ఇతర ఆచార్యులతో కలిసి ఆవిష్కరించారు. జనవరి 5 నుంచి 7వ తేదీ వరకు రామమహేంద్రవరం గైట్ కళాశాల వేదికగా ఈ సభలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.సీతారత్నం, డాక్టర ఈశ్మరయ్య, డాక్టర్ పి. లావణ్య, డాక్టర్ రత్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు. సదస్సులో ఏయూ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని రాష్ట్ర ప్రచార కార్యదర్శి భోగరాజు సూర్యలక్ష్మి కోరారు.

# సమిష్టి కృషితోనే చిన్నారుల భద్రత





▶▶ మొదటి పేజీ తరువాయి

తోందన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ న్యాయ కళాశాల విద్యార్థులు మూట్ కోర్టు ద్వారా చేసిన ప్రదర్శనలను కొనియాడారు. ఈకార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, , ఆచార్య ఎస్.సుమిత్ర, ఆచార్య రాజ్యలక్ష్మి, ఆచార్య కె.సీతామాణిక్యం తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం వివిధ సంఘటలపై న్యాయస్థానాలలో జరిగే వాదనలు నమూనాను(మూట్ కోర్ట్) విధానాన్ని ఏయూ న్యాయ కళాశాల విద్యార్థులు ప్రత్యక్షంగా చేసి చూపారు. బాధితులు, నిందితుల తరుపున వాదోపవాదాలు జరిపే విధానం, న్యాయమూర్తు లకు సాక్ష్యాధారాలను అందించి, నిందితులకు శిక్షపడే పద్ధతులను విద్యార్థులు ప్రత్యక్షంగా చేసి చూపారు. న్యాయస్థానం పనిచేసే విధానాన్ని కళ్లకుకట్టినట్టు చూపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, ఏయూ సిబ్బంది, న్యాయ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏయూ తరపున సీపీని ఘనంగా సత్కరించారు.

# ఏయూలో ఘనంగా.. డాక్టర్ టీఎం రాధాకృష్ణ స్మారకోపన్యాసం

▶▶ మొదటి పేజీ తరువాయి

అండ్ ద బర్త్ ఆఫ్ బయాలజీ' అంశంపై ప్రసంగించారు. ముందుగా ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్, విభాగ ఆచార్యులతో కలిసి ఆయన ఆచార్య టి.ఎం. రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆచార్య టి.బలరామ్ మాట్లాడుతూ బయాలజీ, కెమిస్ట్రీల నుంచి బయోకెమిస్ట్రీ రావడం, తదుపరి కాలంలో బయో టెక్నాలజీ వంటి నూతన శాఖలు ఏర్పడటం తదితర అంశాలను వివరించారు. ఆచార్య టి.ఎం రాధాకృష్ణన్ ఐఐఎస్‌సి పూర్వవిద్యార్థి కావడం గర్వకారణమన్నారు. 1921 నుంచి బయోకెమిస్ట్రీ మన దేశంలో బోధనలో ఉందని, 1960 తరువాత దేశ వ్యాప్తంగా విభిన్న విశ్వవిద్యాలయాలు దీనిని బోధించడం ప్రారంభించాయని, వీటిలో ఏయూ ఒకటి కావడం గర్వకారణమన్నారు. ఏయూని గతంలో తాను సందర్శించిన సందర్భాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఏయూలో రీసెర్చ్ లాబరేటరీలు, స్టార్టప్ ఎకో సిస్టం అభివృద్ధి చేసి విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచిన విధానాన్ని వివరించారు. నేడు 57 దేశాల నుంచి వెయ్యి మందికిపైగా విద్యార్థులు ఏయూలో ఉన్నత విద్యను అభ్యశించడం ఏయూ అనుసరిస్తున్న అత్యుత్తమ ప్రమాణాలకు నిదర్శనమన్నారు. రానున్న రోజులో ఆంధ్రవిశ్వవిద్యాయలం ఈ ఒరవడదిని మరింత కొనసాగించనున్నట్లు తెలిపారు. అనంతరం వర్సిటీ తరపున ఆచార్య పి.బలరామ్‌ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో ఏయూ బయోకిమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య జి.సుభాషిణి దేవి, ఆచార్య టి.రాఘవ రావు, విశ్రాంత ఆచార్యులు, కె.పి.జె హేమలత తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ పూర్వవిద్యార్థులు, సైన్స్ కళాశాల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాల్లో మిషనరీల సేవలు ప్రశంసనీయం

**ఏయూ న్యూస్, డిసెంబర్:** విద్య, వైద్య రంగాలలో క్రైస్తవ మిషనరీలు అందించిన సేవలు ప్రశంనీ యమని ఏయూ ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు అన్నారు. ఇటీవల ఏయూ సెంటర్ ఫర్ స్టడీ ఆన్ సోషల్ ఎక్స్ క్లూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ స్టడీస్ ఆధ్వర్యం లో నిర్వహించిన 'భారత దేశంలో క్రైస్తవ మిషనరీలు–సామాజిక చేరిక కోసం ఒక మార్గం' సదస్సులో ఆయన మాట్లాడారు. మదర్ థెరీసా వంటివారు స్థాపించిన నంస్థలు వృద్ధులు, అనాథ లు, రోగులకు విశేష సేవలు అందించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధిం చాయన్నారు. కేంద్రం సంచాలకుడు డాక్టర్ పి.సుబ్బారావు మాట్లాడుతూ భారతదేశం అనేక మతాల ప్రజలకు స్థానం కల్పించిందన్నారు. 2011 జనాభా గణాంకాల ప్రకారం దేశంలో హిందువులు 70 శాతం, ముస్లింలు 14.2 శాతం, క్రైస్తవులు 2.8 శాతం, బౌద్ధులు 0.7 శాతం, సిక్కులు 1.72 శాతం, జైనులు 0.37 శాతం మంది ఉన్నారన్నారు. మైనారిటీల కోసం రాజ్యాంగం అనేక చట్టాలు, రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసిందన్నారు. భారత దేశలోని వేల బాషలు,




కులాలు, మతాల సమాహారంతో కూడిన ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచంలోని ఏదేశంలోను లేదన్నారు. పాస్టర్ రెవరెండ్ సుధీర్ కనపర్తి మాట్లాడుతూ క్రైస్తవం ప్రేమ, శాంతిని కోరుకుంటుందన్నారు. క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ కార్యకర్త బందెల దైవ వర ప్రసాద్ మాట్లాడుతూ నాగాలాండ్లో అత్యధికంగా 87 శాతం మంది అత్యల్పంగా బిహార్లో 0.12 శాతం మంది, ఆంధ్రప్రదేశ్ 1.84 శాతం మంది క్రైస్తవులు ఉన్నారన్నారు. భారత రాజ్యాంగం అన్ని మతాలకు సమానమైన, స్వేచ్ఛయుతమైన హక్కు లను కల్పించిందన్నారు. ఈ సదస్సులో డాక్టర్ ఎన్.బాబా వలి, డాక్టర్ జి.శాం తారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ వారం డాక్టరేట్లు

## సోషియాలజీలో గణలక్ష్మికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి నిమ్మకాయల గణలక్ష్మికి డాక్టరేట్ లభించింది. ఏయూ సోషియాలజీ విభాగంలో ‘ ఏ స్టడీ ఆఫ్ ద ఇంఫేక్ట్ ఆఫ్ లీగల్ ఇంటర్‌వెన్షన్స్ ఆన్ జువైనల్ డెలైన్‌క్విన్సీ ఇన్ ద నార్త్ కోస్టల్ రీజియన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ’ అంశం చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమత చేతుల మీదగా గణలక్ష్మి వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. సోషియాలజీ విభాగ ఆచార్యుడు శ్రీమన్నారాయణ పర్యవేక్షణలో గణలక్ష్మి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు గణలక్ష్మికి అభినందనలు తెలియజేశారు.

## పార్మశీలో రాజేశ్వరికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి ఆలేటి రాజేశ్వరికి డాక్టరేట్ లభించింది. ఏయూ పార్మశీ కళాశాలలో గుండె పోటును నియంత్రించే ప్రత్యేకమైన ఔషధాన్ని కనుగొనేవిధంగా చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమత చేతుల మీదగా రాజేశ్వరి వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఫార్మసీ కళాశాల విశ్రాంత ఆచార్యుడు కె.వి.రమణమూర్తి పర్యవేక్షణలో రాజేశ్వరి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు రాజేశ్వరికి అభినందనలు తెలియజేశారు.

## మెకానికల్‌లో శ్రీధర్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి అబ్బిరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఏయూ డాక్టరేట్ లభించింది. ఏయూ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ‘ సిములేషన్ స్టడీ ఆన్ ఇక్రీజ్ క్రైన్‌మాటిక్స్ అండ్ డైనమిక్ కంట్రోల్ ఆఫ్ ఏ రెడ్యున్‌డెంట్ రోబోట్ ఇన్ వెర్చువల్ అగ్రికల్చర్ ఇన్విరాన్‌మెంట్స్’ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమత చేతుల మీదగా శ్రీధర్ రెడ్డి వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. మెకానికల్ విభాగ ఆచార్యుడు వీవీఎస్ కేసవరావు పర్యవేక్షణలో శ్రీధర్‌రెడ్డి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు శ్రీధర్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

# ఏయూ ఉమెన్స్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్‌గా డాక్టర్ పల్లవి



▶▶ మొదటి పేజీ తరువాయి

ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్ ఎ. పల్లవి, ఇంచార్జి డైరెక్టర్ డాక్టర్ ఉష నుంచి బాద్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఏయూ కోపరేటివ్ సోసైటి అధ్యక్షులు ఆచార్య వి.సిద్ధయ్య కార్యవర్గసభ్యులు అభినందనలు తెలియజేసారు. ఆలాగే ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయమోహన్, ఏయూఇంటర్నేషనల్ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ ఆచార్య ఆషా ఇమ్మానియల్ రాజ్, ఎన్‌సిసి అధికారి ఆచార్య యుగందర్ తదిదతులు అభినందనలు తెలిపారు. దుర్గాబాయ్ దేశ్ ముఖ్ విభాగం ఉద్యోగులు అభినందనలు తెలియజేసారు.



# మహిళలపై వేధింపులు స్వేచ్ఛను ఉల్లంఘించడమే

**ఏయూ న్యూస్, డిసెంబర్:** పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక, ఇతరత్రా వేధింపులు మహిళల హక్కులు, స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ మాజీ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఉష అన్నారు. ఇటీవల ఏయూలో జరిగిన అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సురక్షితంకాని పని ప్రదేశం ప్రతికూలమైన పని వాతావరణాన్ని సృష్టిస్తుంది, మహిళలు పనిలో పాల్గొనడాన్ని నిరుత్సాహపరుస్తుందని తెలిపారు. ఇది వారి సామాజిక, ఆర్థిక సాధికారతను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. కార్యాలయం లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిహారం) చట్టం 2013 అమలులోకి వచ్చినప్పటికీ, ఉన్నత విద్యా సంస్థల విద్యార్థులలో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పే పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయన్నారు. చట్టం గురించి. కార్యాలయంలో సెన్సిటైజేషన్‌ను పెంచడంపై తగినంత ప్రాధాన్యత ఉంటే తప్ప పోస్‌యాక్ట్ |సమర్థవంతంగా పని చేయదన్నారు. మహిళా విద్యార్థులు కార్యాలయంలో సమానత్వం మరియు స్వేఛ్ఛ వారి ప్రాథమిక మానవ హక్కు అని తెలుసుకోవాలి, కార్యాలయంలోని పురుషుల లైంగిక ప్రవర్తన వారి నిరాడంబరతను నాశనం చేస్తుందని భావించినప్పుడల్లా, వారు ప్రతి సంస్థలో ఏర్పాటు చేయవలసిన అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ICC)ని సంప్రదించవచ్చని సూచించారు. దీంతో పాటు పురుషుల మైండ్ సెట్‌లో మార్పు రావాలన్న డాక్టర్ ఉష పని ప్రదేశంలో ‘అసహ్యమైన’ లైంగిక ప్రవర్తనల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. అందువల్ల పని ప్రదేశంలో తగిన లైంగిక ప్రవర్తన,



సురక్షితమైన పని సంస్కృతిని అనుసరించడం , ప్రతికూల పని వాతావరణాన్ని నిషేధించడం సాధ్యమవుతాయన్నారు. (POSH) చట్టంలోని నిబంధనలు డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ సలహాపై ఆంధ్రా యూనివర్సిటీ, “కార్యాలయంలో మహిళలపై లైంగిక వేధింపులు (నివారణ, నిషేధం మరియు పరిష్కారం) చట్టం 2013 నోటిఫికేషన్‌ను గుర్తుచేసుకోవడానికి (POSH ACT), ఈ చట్టంలోని నిబంధనల గురించి విద్యార్థులు మరియు ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు డిసెంబర్ 12 నుండి 15వ తేదీ వరకు ఆంధ్రా యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల్లోని వివిధ విభాగాలతో పాటు ఏయూ అనుబంధ కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ మాజీ ఇన్ ఛార్జ్ డైరెక్టర్ డా.పి.ఉష మరియు రీసెర్చ్ అసోసియేట్స్ డా.టి.సాంబశివరావు మరియు డా.కె.రవికుమార్ మరియు బి.జె.కిరణ్ ప్రసాద్ రీసెర్చ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.







# ఘనంగా సి.ఎం జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు డిసెంబర్ 21 ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఏయూ కంప్యూటర్ సైన్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్, పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమక్షంలో వందలాది మంది ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు కేకు కటింగ్ చేసారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే ఏయూ లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి సర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంశ్య విగ్రహం వద్ద విద్యార్థులు నాన్ టీచింగ్ స్టాఫ్, పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి కేకు కటింగ్ చేసారు. ఈసందర్భంగా విద్యార్థులు రక్తదానశిభిరం లో పాల్గొని



రక్తదానం చేసారు. ఈసందర్భంగా ఆచార్య ప్రసాదరెడ్డి మరలా వైస్ ఛాన్సలర్ పదవి చేపట్లాలని ఆకాంక్షించారు. ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య కె.సమత, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్, తదితర ఆచార్యులు, అధికార్లు పాల్గొన్నారు.





## ఏయూ చదరంగం మహిళల జట్టు ఎంపిక



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం చదరంగం మహిళల జట్టు ఎంపిక జరిగింది. ఈసందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి చదరంగం మహిళా జట్టును అభినందించారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ ఈనెల 26 నుంచి 29 వరకు చెన్నె డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ లా యూనివర్శిటి లో మహిళల చదరంగం పోటీలు జరుగుతాయన్నారు. జట్టు కోచ్గా పి. దీప్తి వ్యవహరిస్తారన్నారు. పరిశోధ కులు సురేష్‌బాబు, గెస్ట్ ఫ్యాకల్టీ దిలీప్, ఫణి క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏయూ ఫుట్‌బాల్ జట్టుకు అభినందనలు

**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంటర్ యూనివర్శిటి ఫుట్‌బాల్ జట్టు ఎంపిక జరిగింది. ఈ జట్టు సౌత్ ఇండియా యూనివర్శిటి పోటీల్లో పాల్గొనున్నట్లు ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయ మోహన్ తెలిపారు. ఈపోటీలు చెన్నె ఎస్.ఆర్.ఎం యూనివర్శిటిలో ఈనెల 25 నుంచి 30 వరకు ఇంటర్ యూనివర్శిటి ఫుట్బాల్ పోటీలు జరుగుతాయన్నారు. జట్టు కోచ్‌గా ఎన్ సురేష్బాబు వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ.పల్లవి ఫుట్బాల్ జట్టును అభినందించారు. వర్శిటి తరపున ఫుట్బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ విద్యా విభాగం గెస్ట్ ఫ్యాకల్టీ తోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.



Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422